


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 31 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08












# జలదిగ్బంధంలో ఓరుగల్లు

## నీట మునిగిన ఇళ్లు

### వరదల్లో చిక్కుకుని ప్రజల విలవిల

### డ్రోన్లతో ఆహార పదార్థాల సరఫరా

### సహాయక చర్యల్లో కొండా

### కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్, అక్షిత బ్యూరో : ఓరుగల్లుకు వరద ఉధృతి పోటెత్తింది. జలదిగ్బంధంలో ఓరుగల్లు విలవిలలాడుతుంది. ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి. కొన్ని కాలనీల్లో ఇండ్లన్నీ నీట మునిగాయి. ప్రజల ఆర్తనాదాలు మిన్నంటాయి. పిల్లలు, వృద్ధులు, పెద్దలకు ఆహార పదార్థాలు లేక అల్లాడే పరిస్థితి. డ్రోన్లతో ఆహార పదార్థాలు అందించే పరిస్థితి దాపురించింది. వరద ఉధృతితో పలు కాలనీల జలమయమయ్యాయి. వరంగల్ నగరం ముఖ్యంగా తూర్పు నియోజకవర్గంలోని అబ్బని కుంట, ఉర్సు కరీమాబాద్ శాఖ, రాజ్ కుంట, కిలా వరంగల్, చాకలి ఐలమ్మ నగర్ ..మిగతా 2లో

# నైపుణ్యంతోనే ఉన్నత స్థితి

### విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, అక్షిత ప్రతినిధి : విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం ..మిగతా 2లో




# పేదలకు అండగా నిలవాలి

### సీఎస్ఆర్ నిధులివ్వండి

### బడులు, ఆసుపత్రులకు చేయూత అవసరం

### పరిశ్రమల స్థాపనకు వెంటనే అనుమతులు

### కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం విసి సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ సమావేశంలో ..మిగతా 2లో

# గడప గడపకు ప్రచారం

### నవీన్ యాదవ్ కు ఓటివ్వండి

### కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ ప్రగతి

### మంత్రి జూపల్లి, జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి : జూబ్లీహిల్స్‌లో ప్రచారం హోరెత్తింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ గడప గడపకు ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ ప్రగతి అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ..మిగతా 2లో

## నైపుణ్యంతోనే ఉన్నత స్థితి



మొదటి పేజీ తరువాయి...

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు. గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే విధంగా కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్ ని శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పేదలకు అండగా నిలవాలి



మొదటి పేజీ తరువాయి...

పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరికి,షెడ్యూల్ తెగలకు చెందిన 6 గురికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో సిఎస్ఆర్ కింద ప్రభుత్వ పాఠశాలల్లో,పిహెచ్సి లలో సదుపాయాలు,వైద్య పరికరాలు, వసతులకు నిధులు మంజూరు చేయాలని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులను కలెక్టర్ కోరారు. సమావేశంలో స్నేహా ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్.ఆర్ కింద అడ్డాకుల పిహెచ్ సి.కి లక్ష 80 వేల రూ.ల విలువైన వైద్య పరికరాలు,సౌత్ ఆసియా సిరామిక్స్, బాలానగర్ వారు మహమ్మదా బాద్ పి.హెచ్.సి కి 5 లక్షల రూ.ల విలువైన వైద్య పరికరాలు జిల్లా కలెక్టర్ కు అంద చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదయ్య, టిజిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ గణేష్,వివిధ శాఖల అధికారులు,పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో ఓరుగల్లు



మొదటి పేజీ తరువాయి...

ఎంహెచ్ నగర్, పద్మాక్షి కాలనీ, కనకదుర్గ కాలనీలో, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీరు ముంపు ప్రాంతాలకు చేరడంతో కనీసం వారిని చేరుకొని భోజనాలు, మంచినీరు అందించే పరిస్థితి కూడా లేదు. ఈ తరుణంలో డ్రోన్ల ద్వారా మంచినీరు ఆహారం అవకాశమున్న మేరకు జిల్లా యంత్రాంగం అందిస్తుంది. ఇండ్లు కూలిపోయి గుడిసెల్లోకి పూర్తిగా నీరు చేరడంతో ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలైన కొన్ని ఫంక్షన్ హాలు, హాస్టళ్లలో ఏర్పాటు చేయగా అక్కడ కూడా పూర్తిస్థాయిలో నీరు చేరి పాములు, తేళ్లు తిరుగుతూ ప్రజల ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గడపాల్సిన పరిస్థితి. ఈ విషయాలను పూర్తిస్థాయిలో సమాజానికి తెలియనీయకుండా మీడియాను కూడా కట్టడి చేసి అవకాశం మేరకు సహాయ చర్యలు చేపడుతున్నారు. దీనంతటికీ కారణం పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరించి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో, ప్రణాళిక బద్ధంగా చేయకపోవడమే దీనికి ప్రధాన కారణమని నగర ప్రజలు భావిస్తున్నారు.



వరద ముంపులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఎన్ నగర్ లో ఎస్ డిఆర్ఎఫ్ బృందాలు బోటు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని బిఆర్ నగర్ లో ప్రజలకు ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. నగర పరిధి లోని 40 వ డివిజన్ లోని బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి బాధితులను పరామర్శించి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద నీరు పూర్తి స్థాయిలో తగ్గేవరకు పునరావాస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, ఎన్టీఆర్ నగర్ సంతోష్ మాత కాలనీ ప్రాంతాల్లో వరద ఉధృతి కొనసాగుతున్నందున 12 మోరీ ప్రాంతం నుండి డ్రోన్ ద్వారా ఆహారాన్ని అందజేయడం జరిగిందని, వరద ప్రవాహం తగ్గిన అనంతరం బాధితులను ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఎస్ఆర్ నగర్ లో మృతి చెందిన వృద్ధుని కుటుంబ సభ్యులను కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పరామర్శించారు. హన్మకొండ సెషన్స్ జడ్జి నిర్మలా గీతాంబాతో కలిసి బాధితుల కోసం తయారు చేసిన ఆహార పొట్లాలను జడ్జి, సిపి, కలెక్టర్ లు సంయుక్తంగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పల్లం పద్మ, తూర్పాటి సులోచన సారయ్య, గందె కల్పన నవీన్, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

మంత్రి జూపల్లి కృష్ణారావు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎర్రగడ్డలో చేపట్టిన ఎన్నికల ప్రచార హోరులో గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి నవీన్ యాదవ్ కు పట్టం కట్టాలని కోరారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని, నవీన్ యాదవ్ విజయానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేశారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలన్ని వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసింది. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు గ్రేటర్ హైదరాబాద్ రూపురేఖలను మార్చుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువత కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు పార్టీ అభిమానులు ఘనంగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి ఉత్సాహ భరితమైన మద్దతు ప్రకటించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

**హుస్నాబాద్ నియోజకవర్గంలో పంట నష్టం ప్రాణనష్టం జరిగింది**

**అధికారులతో అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తాం**

**హుస్నాబాద్ లోని మార్కెట్ యార్డ్ లో తడిసిన దాన్యాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి: భారీ వర్షాలకు మార్కెట్ యార్డు లో ధాన్యం కొట్టుకుపోవడంతో రైతుల ఆవేదన వ్యక్తం చేసారు. పై నుండి వచ్చిన వరద తో నీటిలో మునిగిన మార్కెట్ యార్డు లో ఉన్న వరి ధాన్యం ను పరిశీలించి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం మార్కెట్ లో ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షానికి మార్కెట్లో ఉన్న తన ధాన్యం పూర్తిగా



కొట్టుకుపోయిందని కన్నీటి పర్యంతమైన రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు. ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డు లో ఉన్న మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులతో మాట్లాడారు తుఫాన్ కారణంగా ఊహించినంత ఎప్పుడూ ఎరగని విధంగా మూడు జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం లో కురిసిందని పందలాది మెట్రిక్ టన్నుల ధాన్యం కొట్టుకుపోగా.. వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయిందని హుస్నాబాద్ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట నష్టంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయానని మంత్రి తెలిపారు రేపు ముఖ్యమంత్రి హుస్నాబాద్ పరిధిలో ఏరియల్ సర్వే నిర్వహిస్తారని ఇక్కడికి కూడా రావాలని చెప్పాం అధికారులు రైతుల మొత్తం నష్టాన్ని రికార్డ్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని ముగ్గురు గల్లంతు అయి మృత్యువాత పడ్డారు.వారి డెడ్ బాడీలు దొరకాల్సి ఉంది.మా అధికార యంత్రాంగం శ్రమిస్తోందని అన్నారు. ఇది విపత్తు దీనిని జాతీయ విపత్తు గా గుర్తించాలి.రాష్ట్రానికి కేంద్రం సహకారం చేయాలని జాతీయ విపత్తు కింద తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ అన్ని శాఖలు సమన్వయం చేసుకొని పని చేస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే హైమావతి,ఆర్డిఓ రామ్మూర్తి,ఎమ్మార్వో లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# హుస్నాబాద్ మార్కెట్ యార్డులో వరి ధాన్యం దాదాపుగా తడిసింది

**తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సత్వర చర్యలు.**

**హుస్నాబాద్ మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** మొంథా తుపాన్ ప్రభావంతో బుధవారం రోజంతా హుస్నాబాద్ ప్రాంతం కురిసిన దాదాపు 30 సెంటీమీటర్ల భారీ వర్షానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొట్టుకుపోవడం పూర్తిగా నానిన ప్రాంతాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి వ్యవసాయ మార్కెట్ గోదాం లోని వెనక ప్రహరీ గోడ కింది భాగంలో గోదాం నీరు బయటికి వెళ్ళే మార్గం వద్ద పోతారం నుండి దాదాపు 3 కిలోమీటర్ల ప్రాంతం నుండి వరద బిన్నంగా గోదాం లోపలికి రావడం తో గోదాం లో నీరు చేరి ధాన్యం పూర్తిగా నానడం, కొట్టుకు పోవడం జరిగిందని తెలియగానే నిన్న సాయంత్రం ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెటింగ్ అధికారులు అప్రమత్తమై ప్రహరీ గోడను 2 మీటర్ల పొడవు పూర్తిగా తొలగించడం వల్ల నీరు బయటికి వెళ్లిందని తెలిపారు. గోదాం లో దాదాపు 1500 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోవడం జరిగిందని ప్రాథమిక సమాచారం. మార్కెటింగ్ అధికారులు తడిసినది, కొట్టుకుపోయిన మొలకెత్తిన ధాన్యం వివరాలు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ చేపడతాం అని తెలిపారు. రైతులు నానిన ధాన్యాన్ని ఆరబోసుకోవాలని తేమ తగ్గిన వెంటనే గన్నిలలో నింపితే కొట్టుకుపోకుండా ఉంటుందని రైతులకు తెలిపారు. వాతావరణ శాఖ మొంథా తుపాన్ ప్రభావం గూర్చి గత కొన్ని రోజులుగా ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం చేరవేశామని అన్నారు . రైతులు హార్వెస్టింగ్ చేసి వెంటనే మార్కెట్ గోదాం కి తీసుకు రావడం వలన ఆరా బెట్టడానికి చాలా రోజుల పడుతుందని రైతులు వ్యవసాయ వ్యవసాయ క్షేత్రాలలో ఆరా బోసి తేమశాతం రాగానే గోదాంకి తీసుకురావాలని జిల్లా రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో లక్ష్మారెడ్డి డిఎం మార్కెటింగ్ నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆయా శాఖల అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

# సామాజిక తెలంగాణ సాధనకు ఉద్యమం

**టీజేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధిస్తే పాలనలో, విద్య, ఉద్యోగా లతో పాటు ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశించాము కానీ గత పది సంవత్సరముల పాలనలో ఉన్న బిఆర్ఎస్ ఆ వైపు అడుగులు వేయకపోగా స్థానిక సంస్థల్లో ఉన్న బీసీ రిజర్వేషన్లను మరింత తగ్గించింది అని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ఆనాడే ఉద్యమ కాలంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పినట్లు భౌతిక తెలంగాణను సాధిస్తాం కానీ సామాజిక తెలంగాణను సాధించుటకు స్వరాష్ట్రంలో రెట్టింపు ఉద్యమము చేయవలసి ఉంటుందనికి అన్నారు. అందులో భాగంగానే సామాజిక తెలంగాణ నిర్మాణంలో బీసీ రిజర్వేషన్లు ఒక కీలక అడుగు. ఈ నేపథ్యంలో తెలంగాణ జన సమితి ఒకటి నవం బర్ శనివారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ బషీర్బాగ్ హైదరాబాదులో నిర్వహిస్తున్న బీసీ సదస్సు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ కోదండరాం పాల్గొంటారు. రాజ్యాంగ ప్రక్రియ ద్వారానే రిజర్వేషన్లు పెంపు సాధ్యమని విశ్వసించే అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఈ సదస్సులో పాల్గొని ఉద్యమాన్ని బలపరచ వలసిందిగా కోరుతున్నాం.

# 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం బి.గంగారం లో గురువారం నాడు 15 వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ నందు పోలీసు ఫ్లాగ్ డే-2025 దినోత్సవాల లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో బెటాలియన్ లోని వివిధ రకాల అత్యాధునికమైన తుపాకులను స్కూల్ పిల్లలకు ప్రొజెక్టర్ వీడియో ద్వారా వాటి సామర్థ్యాలను మరియు పనితీరును స్కూల్ విద్యార్థులకు వివరించటం జరిగింది. అనంతరం బెటాలియన్ కమాండెంట్ ఏ.అంజయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలలో భాగంగా ఈసారి కూడా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ప్రస్తుత సమాజంలో పిల్లలు అన్నిరకాల తుపాకులపై అవగాహన కలిగిఉండాలని అభిప్రాయపడ్డారు. అందువల్లనే ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు ఎస్.శ్రీధర్ రాజా, యస్.డి.రంగారెడ్డి విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు మరియు డిఎవి స్కూల్ యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, గంగారం హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు మరియు అధికారులు, కానిస్టేబుల్ అధికారులు పాల్గొని విజయవంతం చేశారు.

# డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయండి

**మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలని రామన్నపేట మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. నవంబర్ 2 నుండి 10 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లో డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాల న్నారు. 1980 సంవత్సరంలో ఆవిర్భవించిన డివైఎఫ్ఐ అందరికీ విద్య,ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యాలతో అసమానతలు లేని సమాజం కోసం పనిచేస్తుందన్నారు. నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవేవి పట్టించుకోకుండా మాయ మాటలు చెప్పి యువతను మోసగించాయని అన్నారు. భగత్ సింగ్ చేగువేరా స్ఫూర్తితో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఉద్యమిస్తుంది అన్నారు,

# రంగు మారినా కొనుగోలు చేయాలి

**పాలడుగు నాగార్జున**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రైతుల పంటలు మార్కెట్లలో అమ్మకానికి వచ్చిన సమయంలో వర్షాల కారణంగా తీవ్ర నష్టం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలడుగు నాగార్జున అన్నారు. ఈ సంవత్సరం రైతాంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. వరినాటినప్పటి నుండి యూరియా దొరకక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు పండిన పంటను అమ్మాలనుకున్నా వర్షం ఒకవైపు, రైస్ మిల్లర్ల సిండికేట్ మరోవైపు రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది, అని తెలిపారు. లారీ ఒక్కదానికి నాలుగు నుండి 13 క్వింటాళ్ల ధాన్యాన్ని కట్ చేయడం తీవ్రమైన అన్యాయమని ఆయన అన్నారు. గతంలో పంట నాణ్యత ఆధారంగా కోతలు విధించని ప్రభుత్వం, ఈసారి ఎందుకు ఇలా జరుగుతోందని రైతులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపడం, జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ లోపం తీవ్రంగా ఉందని ఆయన విమర్శించారు. పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లను ఆజమాయిస్ చేసే స్థితిలో లేదు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలి. ఇప్పటికే పత్తి రైతులు తీవ్ర నష్టపోయారు, పెట్టుబడులు కూడా తిరిగి రాని స్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ కూడా నేటికీ రాలేదు, అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపు రాజు, మండల కమిటీ సభ్యులు సైదులు, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, కట్ట అంజయ్య, జంజిరాల శ్రీను, ప్రతాపరెడ్డి, వెంకన్న, రుద్రాక్షి రాములు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిప్యూటీ సీఎం భట్టికి వినతి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మొంథా తూఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని 29.10.2025 బుధవారం రోజు హైదరాబాద్ ప్రజా భవన్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి విజ్ఞప్తి చేసారు కల్లూరు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మా రెడ్డి,వేంసూరు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదె ప్రసాద్.ఈ విష యంపై సానుకూలంగా స్పందించి రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల వివరాలు అధికారుల నుండి రాగానే వారిని ఆదుకుంటామని చెప్పారు.

## బాల్య వివాహాలు-ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని మహిళ సమైక్య భవనంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం,రచ్చ పల్లవి సమక్షంలో లీగల్ సేల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం,అల్లోజు విజయలక్ష్మి లీగల్ ఎయిడ్ ద ఏర్పాటు చేయడం జరిగింది,40 మంది మహిళా సంఘాల అధ్యక్షురాలకు బాల్య వివాహాల పై,పోక్సో చట్టం,మహిళల రక్షణ,విద్య వైద్యం,సమాన హక్కులు లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించారు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు,ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు రచ్చ పల్లవి, గుండు మాధవి,కవిత,సరిత, నరసింహ,సిఆర్ పిలు,సిసిలు, వివిధ గ్రామాల మహిళా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండలం లోని మాలిపురం, రాజన్న కొక్యానాయక్ తండా,తొండ, మామిడాల, వెలిశాల, బండ్లపల్లి గ్రామాల లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, ఇందిరా క్రాంతి పథకం (ఐ కె పి)సి సీ నాగయ్య,తో కలిసి సందర్శించడం జరిగింది. కొనుగోలు కేంద్రం లోని ధాన్యం ను అరబెట్టలని, టార్పాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని, రైతుల క్రమ సంఖ్య నమోదు చేయాలనీ, కనీస అవసరాలను అందుబాటులో ఉంచుకోవాలి, తేమ శాతం వచ్చిన కుప్పలను ట్యాగ్ చేసిన మిల్లు లకు పంపించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ధరావతు బీమ్ జా నాయక్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధరావతు రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా నిలవాలి

### సమన్వయంతో పనిచేయాలి

### అధికారులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ దాట కి దెబ్బతిన్న రోడ్లను ఆర్ అండ్ బి శాఖ అధికారు లు గుర్తించి రైతులు ధాన్యం రవాణాకు ఇబ్బంది కలగకుండా గ్రామాల నుంచి వచ్చే రోడ్లలో గుంతలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేయాల న్నారు.ముఖ్యంగా పంట చేతికి అంది వచ్చే వేళ తుఫాను రైతన్న తీవ్ర నిరాశకు ఇబ్బం దులకు గురిచేసిందని రైతుకు అండగా అధికారులంతా నిలవాలని కోరారు. పంట నష్టం అంచనావేసేందుకు వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా ప్రతీ గ్రామానికి వెళ్లి పంటపొలాలను పరిశీలించి సర్వే నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు.విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులు, గాలి కి తెగిపోయిన కరెంట్ లైన్స్, పోల్స్ అన్నిటిని గుర్తించి వెంటనే పునరుద్దరించాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్లు పెద్ద మనసుతో రైతు సంక్షేమం కోసం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్స్ ను కోరారు.మిల్లుల వద్ద రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

ఎంఈఓలు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.గ్రామస్థాయిలో ఏ సమస్యలున్న గుర్తించి సంబంధిత అధికారులకు తెలియచెప్పే బాధ్యతను ఉపాధ్యాయులు చేపట్టాల న్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేకం గా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతు ందని అందులో అధికారులు గుర్తించిన సమస్య లను, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కోరారు.అకాల ఆపద సమయాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు పరస్పర సహకారంతో సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, అగ్రికల్చర్, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, ఎంపీడీఓ లు, పంచాయతీ రాజ్ శాఖ, ఎలక్ట్రికల్ శాఖ, ఎంఈఓలు, ఇరిగేషన్, మిల్లర్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురబి




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికా రులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలలో బంద్ విజయవంతం.

### ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్రం కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంటర్మీడియట్, డిగ్రీ,పారామెడికల్, ఇంజనీరింగ్, లా కళాశాలలో బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.అందులో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల బంద్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు సుమారుగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల కావాల్సిన ఉంది అని కానీ ప్రభుత్వం మాత్రం తమకు ఎం పట్టనట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు.గత ప్రభుత్వ నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట ఆడిందని అందుకే విద్యార్థులంతా ఏకమై గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారు అని అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్స్ లేకుండా గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వ కూడా చేస్తున్నది ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి విద్యార్థుల వైపు చూడాలని అన్నారు. లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అని హెచ్చరిస్తావున్నాం.విద్యార్థులు పై చదువులుచదువుకోడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యాశాఖకు మంత్రిని కేటాయించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని చేయనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చరిస్తా ఉన్నాం.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు బోడ వంశి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు మద్దెల శ్రీకాంత్, మంచాల మండల కార్యదర్శి రామ్ చరణ్, యాచారం మండల అధ్యక్షులు అజయ్, నాయకులు జశ్వంత్, సాయిరాం, సిద్ధు, ప్రశాంత్, వినయ్, మనీ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# మొంథా తుఫాన్
# సహాయక చర్యలపై సమీక్ష

## జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



**వరంగల్, అక్షిత బ్యూరో:** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుల, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

కలెక్టరెట్‌హోనుండి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,హోజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి లు, ఎన్ డి ఆర్ ఎఫ్ టి మరియు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారుఈ వీసీ లో సీఎం మాట్లాడుతూ..శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తామని అన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులోహోండాలన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని..ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధంరచేస్తున్నామన్నరు16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని...ఇది వరి కోతల కాలం అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందన్నారు

### అధికారులు అప్రమత్తంగా ఉండాలని...

అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలన్నారు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని.. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలన్నారుఎ 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని... అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారువాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని...ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారుప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని..ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదన్నారు.

దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగ అహర్నిశలు ప్రజల వెంటే ఉంటూ ఏర్పాటు చేస్తున్నారని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుట మరిన్ని పడవలు కావాలని కోరారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోహోఅధిక వర్షపాతం వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావసం కల్పించుటకు 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు 1100 మందికి షెల్టర్ కల్పిస్తూ మౌలిక వసతులు కల్పించామని అన్నారు. డి ఆర్ ఎఫ్., ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అందుబాటులో ఉంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయుటలో జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. వీసీ అనంతరంహోకలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు.వర్ష ప్రభావం వల్ల కలిగిన నష్టాలను వివిధ శాఖల అధికారులు క్షుణ్ణం గా క్షేత్ర స్థాయి లో పరిశీలనలు జరిపిహోనివేదికలను సమర్పించాలన్నారు.అత్యవసర సహాయార్థం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3424. జి డబ్ల్యూ ఎం సి 1800 425 1980హోటోల్ ఫ్రీ నెంబర్స్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ దెబ్బకు రైతులు విలవిల

**మహాదేవపూర్ అక్షిత న్యూస్:** మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ దెబ్బకు మిర్చీ రైతులు ఆవేదన తోటి ఆందోళన చెందుతున్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మహాదేవపూర్, బ్రాహ్మణ పల్లి, బొమ్మపూర్, బెగుళూర్, సూరారం తదితర గ్రామాల్లోని రైతులు కొంతమంది కౌలుకు తీసుకొని, మరికొంత మంది



సొంత భూముల్లో పంటలు సాగు చేస్తారు. ఎప్పటిలాగే ఈసారి కొంతమంది రైతులు మిర్చి పంట సాగు చేపట్టారు. సాగు ప్రారంభం నుండి అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టారు. మిర్చి పంట సాగు చేపట్టి 40 రోజులు కావస్తున్న తరుణంలో మొక్కలు పూతకొచ్చే సమయానికి మొంథా తుఫాన్ ప్రభావంతో చేల్లల్లో వర్షపు నీరు నిలిచి చెరువులను తలపించాయి. పలుచోట్ల మిరప మొక్కలు పూర్తిగా నీట మునిగాయి. రైతులు జనరేటర్లు పెట్టి మరి నీటిని బయటకు పంపించారు. గత మూడు సంవత్సరాల నుండి దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక, ప్రకృతి వైపరీత్యంతో రైతులు అప్పుల పాల య్యారు. ఈ సంవత్సరం పంట ప్రారంభంలోనే మొంథా తుఫాన్ రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ముఖ్యంగా కౌలు రైతులు మాత్రం కన్నీటి పర్యంతరం అవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ కమిషనర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** హనుమకొండ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిట్ట మునిగిన ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో గృహ నిర్బంధమైన ప్రజల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలన్నారు. అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించాలని కోరారు.

## అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ స్నాతకోత్సవ్ 2025" గ్రాడ్యుయేషన్ వేడుక..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** వాణిజ్యం , నిర్వహణ విద్యలో ప్రముఖ పేరున్న అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ తన వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుక, స్నాతకోత్సవ్ 2025, ను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 2022 2025 గ్రాడ్యుయేషన్ బ్యాచ్, అధ్యాపకులు కుటుంబాలకు గర్వకారణంగా నిలిచిందనీ నిర్వాహకులు తెలిపారు. ఏజిఐ ఛైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు పట్టుదల, ఆవిష్కరణ, సమగ్రతతో నాయకత్వం వహించాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, విశిష్ట అతిథిగా సిఎంఎ ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేష్ రెడ్డి లు హాజరయ్యారు. వివిధ శాఖలు, రంగాలలో టాపర్లకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కె. మేఘవర్ష రెడ్డి ఓవరాల్ టాపర్ అవార్డు అందుకున్నారు, తరువాత స్థానాల్లో ప్రొద్దుటూరి తనుశ్రీ, శాలిని, మేఘనా సర్దివాల్ లు ఉన్నారు. 2 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాలలోకి అడుగుపెట్టడంతో వేడుక ముగిసిందనీ , నైతిక భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య నిపుణులను పెంపొందించడంలో ఏజీఐ నిబద్ధతను పునరుద్ఘాటించిందనీ ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా జన హృదయ నేత బెల్లం శ్రీనన్న జన్మదిన వేడుకలు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీనన్న అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి టపాసులు కాల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం ర్యాలీ గా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. నీకు అర్ధమవుల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలన

**కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**అధికారులు పర్యవేక్షణలో ఉండాలి**

**కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** హయత్ నగర్ డివిజన్ లోని సిద్ధి వినాయక కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు అధికారులకు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డి ఈ దామోదర్, ఏ ఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు నాని, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అఖిల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా ఇల్లు కూలిపోయిన బాధితులకు అండగా ఉంటాం

**ఎమ్మెల్యే మల్ రెడ్డి సహకారంతో వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయిస్తాం**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో కూలిపోయిన ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** గతకొన్ని రోజులుగా మోంతా తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా మంచాల మండలంలో ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకొని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు గురువారం రోజున తుఫాన్ కారణంగా కూలిపోయిన ఆరుట్ల గ్రామానికి చెందిన గట్ల గణేష్ నూకం రమేష్ చిందం యాదయ్య బొద్రమోని మల్లేష్ నూకం బన్ని తదితరుల ఇండ్లను ఆయన పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తుఫాను వల్ల ఇండ్లు కూలిపోగా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార సురేష్ ఎన్నిదుల సురేష్ మానిపాటి వెంకటేష్ నూకం మల్లేష్ నూకం బాలరాజు భాస్కర్ రైనా ఎండి అశ్రఫ్ ఇంద్రోజు ఆంజనేయులు నూకం సత్యనారాయణ నూకం లక్ష్మయ్య ఆడెపు మధు నూకం భాస్కర్ నూకం శంకర్ నూకం రమేష్ ఆడెపు బాలయ్య ఆవ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలందరూ

# అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పునరావాస కేంద్రాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు**

**మున్నేరు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ మరిన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కాల్వొడ్డు వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించి, నయాబజార్ స్కూల్ లోని పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తుపానుతో ఎగువ జిల్లాలో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం, నగర మేయర్ పునకొల్లు నీరజ అదనపు కలెక్టర్ పి శ్రీజ మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్ నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు భోజనం నాణ్యత హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీసారు. చిన్న పిల్లలు, వృద్దులు మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో నుండి ఉధృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు.

అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు.

వరద పెరిగినందున మున్నేరు నది బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా ఖమ్మం అర్డీవో నరసింహారావు ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్ ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు మున్సిపల్ పోలీస్ ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**భారీ వర్షాలతో హుస్నాబాద్ లో రోడ్లన్నీ అస్తవ్యస్తం**

**అవగాహన లేకుండా రోడ్డు వెడల్పు చేశారు.**

**బత్తుల శంకర్ బాబు,బీజేపీ పట్టణ అధ్యక్షులు,హుస్నాబాద్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** మొంథా తుపాన్ వల్ల హుస్నాబాద్ పట్టణంలో అత్యధికంగా 30 సె.మీల వర్షం కురవడంతో పట్టణంలోని ప్రధాన రహదారి దుకాణాలు పంట పోలాలు నీటి మునిగి రైతులు, వ్యాపారస్తులు నష్టపోయారని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అరెపల్లెలోని రైతుల పంట పోలాలను పరిశీలించి, అనంతరం అరెపల్లె కోనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులను పరామర్శించి కోనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, రైతులతో కలిసి బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలు, బస్టాండ్ పలువురిని తుఫాన్ వల్ల ఇబ్బందులకు గుర్రైయిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ మొంథా తుపాన్ వల్ల హుస్నాబాద్ పట్టణంలోని అరెపల్లెలో చాలా మంది రైతుల పంటలు నేలవాళి,పోలాల్లో మట్టి పెరుకుపోయి నీళ్లు నిండి వరి పంట పూర్తిగా మునిగిందని, దీంతో వడ్లు మొలకెత్తి, రైతులు నష్టపోతున్నారని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 10-15 రోజుల నుంచి రైతులు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారని కాంట వేయకుండా, అసలు విపణి అధికారులు కోనుగోలు కేంద్రం వైపు కూడా వస్తాలేరని రైతుల ఆందోళనకు గురవుతున్నారన్నారు. కొందరి రైతుల వడ్లు మొలకెత్తడంతో రైతులు ఆందోళన పడుతున్నారని తెలిపారు. తాలు, తేమ, తరుగు పేరుతో రైతులను అధికారులు అరిగోస పేడుతన్నారన్నారు. కోనుగోలు కేంద్రాల ధ్యానం కోనుగోలు వేగం పెంచకపోవడంతో అనేక మంది రైతులు బిక్కుబిక్కుమనుకుంటూ ఉంటున్నారని, ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల భారీ వర్షాలు కురిస్తున్నప్పడల్లా ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలు, వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ లక్షలు నష్టపోతున్నారని, ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని డిమాండ్ చేశారు. పట్టణంలోని పూజ సెంటర్ యాజమాని 1 లక్ష రూపాయల నష్టం, బట్టల షాప్ యాజమాని 1 లక్ష రూపాయల వరకు నష్టపోయారని వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ కార్యదర్శి వడ్డేపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్ కోశాధికారి బుర్ర రాజు బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి వెల్దండి సంతోష్ ఆశాడపు శ్రీనివాస్ రమణ రిషి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరుల ధీరత్వం మరువలేనిది

**డిసిపి సునిత రెడ్డి**

**అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా**

**ఘనంగా ఇబ్రహీంపట్నంలో రక్తదాన శిబిరం**

**రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది, పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, రాజకీయ నాయకులు**







**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ప్రజకు రక్షణ కల్పిస్తూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల ధీరత్వం మరవలేనిదని మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి తెలిపారు. పల్లెల్లో శాంతి నెలకొల్పడంలో ప్రజల భాగస్వామ్యం పోలీసులకు ఎంతో అవసర మని గుర్తు చేశారు. పోలీస్ అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, పలు కళాశాలల విద్యార్థులు రక్తదానం చేశారు. విద్యార్థులు, యువకులు రక్తదానం చేసేందుకు వందలాదిగా ముందుకు రావడం హర్షనీయ మన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1959 అక్టోబర్ 21న లడక్ లో జరిగిన ఘటనలో అనేక మంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు. కొంతమంది చైనీస్ పోలీసు అధికారు లకు చిక్కారని గుర్తు చేశారు. వారి కాల్పుల్లో మృతి చెందారని తెలిపారు. మృతదేహాలను కూడా చైనీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారన్నారు. సుమారు మూడు వారాల తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన అనేక చర్చల అనంతరం మృతదేహాలతో పాటు వారి ఆధీనంలో ఉన్న పోలీసులను విడుదల చేశారని వివరించారు.

1960 అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా విధి నిర్వహణలో అనేకమంది ఆయా సందర్భాల్లో పోలీసులు అమరులయ్యారని తెలిపారు. మంచాలలో పని చేసిన ఎస్ఐ సైదయ్య, కానిస్టేబుల్ సాయిలుతో పాటు యాచారం పోలీస్ స్టేషన్ పేల్చివేసిన ఘటనలో అమరులైన పోలీసులకు త్యాగాలను కొనియాడారు. అక్టోబర్ 21 పోలీసుల అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని వారి కుటుంబాలను రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో తమ పోలీసులు కలిసి కుటుంబ స్థితిగతులు తెలుసుకోవడం జరుగుతుందని వివరించారు. తమకు తోచిన సహాయాన్ని వారికి అందజేస్తున్నామన్నారు. ఇటీవల నిజామాబాదులో ఓ నిందితుని అరెస్టు చేసి వాహనంపై తీసుకువెళు తున్న క్రమంలో నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో కానిస్టేబుల్ ను పొడిచి హత్య చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఆ కుటుంబానికి ప్రభుత్వ సహకారంతో తమ పోలీసు శాఖకు అండగా నిలుస్తోందని కుటుం బానికి భరోసా ఇచ్చారు. వారి అమరత్వాన్ని కొనియాడుతూ. ఈ వారోత్సవాల సందర్భంగా కొవ్వొత్తులు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకునేందుకు గాను రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి తమ వంతు సహకారాన్ని, మద్దతును తెలియజేస్తున్నామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ పై యువత అప్రమత్తంగా ఉండాలని, ఈ అంశాన్ని తీసుకొని ఇంజనీరింగ్ కళాశాలలోవిద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించామన్నారు. విధి నిర్వహణలో స్త్రీ, పురుష బేధం చూపించవద్దని తెలియజేస్తూ పోలీసు సిబ్బందికి సైతం వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలో పాల్గొన్న వారి వివరాలను ప్రత్యేక వెబ్ సైట్ లో పొందుపరిచామని, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతు ందని వివరించారు.

ప్రజలకు రక్షణ కల్పించడం కోసం విధి నిర్వహణలో పోలీసులు వెనకడుగు వేయకుండా ముందుకే సాగుతున్నామని తెలిపారు. మహిళలు, యువతులు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. వారిని సన్మార్గంలో నడిపించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నా మని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలతో మమేకమై పోలీసులు చేస్తున్న అనేక కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని గుర్తు చేశారు. తద్వారా పల్లెల్లో శాంతిని నెలకొల్పడం సాధ్యమవుతుందన్నారు. రక్తదాన శిబిరంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, సీఐలు ఎస్ఐలు కలిసి డీసీపీ సునీత రెడ్డి సమక్షంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ కేపీవీ రాజు, సీఐలు మహేందర్ రెడ్డి రవికుమార్, నందీశ్వర్ రెడ్డి, మధు ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

**ఎకరాకు 40వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి**

**ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా నాయకులు గుగులోతు అరుణ్ నాయక్**



**రాయపర్తి అక్షిత ప్రతినిధి** మెంథ తుఫాన్ వల్ల నిన్న కురిసిన భారీ వర్షాలకు వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన వరి పంట భారీ వర్షంతో నీటిపాలైంది మండలంలోని పలు గ్రామాల్లో వందల ఎకరాల వరి పంట భారీ వర్షంతో ఈదురు గాలులతో నేల కూలడం జరిగింది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటను అంచనా వేసి ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అరుణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ఇలాంటి భారీ వర్షాలతో రైతు నష్టపోతున్నాడని వీటిని ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా కొనుగోలు సెంటర్లలో సరైన సౌకర్యాలు లేక వడ్లు వర్షాలకు కొట్టుకుపోతున్నాయని అన్నారు. రైతులకు కొనుగోలు సెంటర్లలో వడ్లను కప్పడానికి టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గూగులోతు వీరన్న, గుగులతు లక్ పతి, నరసింహా, గూగులోత్ దేవుల, శీను, బానోతుబిచ్చ, గూగులోతు దేవ్ సింగ్, భీమా, బాలు, అమర్ సింగ్, భూక్య బాలరాజు, రమేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం చిర్ర గూడూరు గ్రామాల మధ్య ఉన్న బిక్కేరు వాగు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుండ తో రైతులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా కురవక ఏదో నామమాత్రంగా బిక్కేరు వాగు ప్రవహించడంతో కొద్దిగా రైతులు బిక్కేరు పరిసర ప్రాంతాల్లో ఉన్న తమ వ్యవసాయ పంటలను బోరు మోటార్ల ద్వారా ఆధారపడి సాగు చేశారు , బిక్కేరు వాగు పరిసర ప్రాంతంలోని జనగామ జిల్లా దేవరుప్పుల యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, నాగారం, వర్ధ మానుకోట, జాజి రెడ్డిగూడెం, శాలిగౌరారం, కోట మర్తి, చిర్ర గుడూరు తదితర మండలాల రైతులు బిక్కేరు వాగు పై ఆధారపడి సాగు చేస్తున్నారు,. గతంలో బిక్కేరు వాగు తోపాటు మూసి పరివాహ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఇసుక రవాణా చేయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కానీ నేడు ఈ ప్రాంతం నుండి ఇసుక తరలింపును నిషేధించడం తో పాటు చెక్ డ్యాము లు నిర్మించడం మూలంగా నీరు నిలవడంతో భూగర్భ జలాలు నీటిమట్టం పెరిగి చుట్టుపక్కల ఉన్న రైతుల బావుల్లో నీరు సమృద్ధిగా లభిస్తున్నది అలాగే వ్యవసాయ బోర్లు కూడా నీటిమట్టం తిరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే శ్రీరాంసాగర్ రెండవ దశ కింద కూడా వేలాది ఎకరాల భూములను సాగు చేస్తున్నారు. దీంతో రైతన్నలు పూర్తిగా వ్యవసాయ పైన ఆధారపడి సాగు చేస్తుండడంతో ఐకెపి కేంద్రాలతో పాటు మార్కెట్కు వేలాది బస్తాల ధాన్యాన్ని రైతులు తరలిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు ఐకెపి కేంద్రాలను ప్రారంభి చడంతో తమ ధాన్యాన్ని విక్రయించు కుంటున్నారు. బాగా అంతరం బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఏ లాంటి ప్రమాదం జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కస్తాల సత్యనారాయణకు మాతృవియోగం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రిటైర్డ్ సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాతృమూర్తి స్వాతంత్ర సమరయోధురాలు కస్తాల రామ తులిశమ్మ (96) గురువారం వారి స్వగ్రామం ఖమ్మం జిల్లా వైరా మండలం కొండకోడిమ గ్రామంలో తుది శ్వాస విడిచారు. రామ తులిశమ్మ తన జీవితకాలంలో ఎంతోమంది పేదలకు రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి గ్రామంలో ఎంతో మంది పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందించేవారు. ఆమె మృతి పట్ల గ్రామ ఉద్యోగులు ఉద్యోగ యూనియన్ నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సంస్కారాలు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు వారి స్వగ్రామం వైరా మండలం కొండకోడిమ గ్రామంలో నిర్వహించనున్నారు.

## పడిపోయిన పంటపొలాల పరిశీలన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం వ్యాప్తంగా పలుచోట్ల మొంథా తుఫాన్ దాటికి పడిపోయిన పంట పొలాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతులతో కలిసి గురువారం పంటపొలాలలో తిరిగి పరిశీలించారు. పంట నష్ట పోయిన రైతులను ఓదార్చారు.వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి వెంటనే పడిపోయిన పంటపొలాలను సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించి వారికి నష్ట పరిహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి గొయ్యి

### స్పందించి మరమ్మతులు చేయించిన కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



**వరంగల్, అక్షిత బ్యూరో:** బుధవారం కురిసిన భారీ వర్షాలకు పోచమ్మ మైదాన్ లోని 80 ఫీట్ల రోడ్డున ప్రధాన రహదారి కూడలిలో పైనుంచి తరచూ నీళ్లు వస్తూ ఉండడ ంతో కింద భూమి మొత్తం నాని భారీ వాహనాలు వస్తూ ఉండటం వలన రోడ్డుమీద పెద్ద గోతి ఏర్పడింది. దీనిని గమనించిన స్థానిక 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమారస్వామి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడి బ్రోక్ లైనర్ సహాయంతో పూర్తిస్థాయిలో రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతను మరమ్మత్తులు చేయించినారు. ఈ విషయమై బుధవారం స్థానిక మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లి డ్రైనేజీ శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తద్వారా తరచూ ఇటువంటి సమస్యలు ఏర్పడకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. సమస్యకు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రమాదాన్ని అరికట్టిన స్థానిక కార్పొరేటర్ ను స్థానికులు అభినందించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు కూలింది

### అయ్యా నన్ను ఆదుకోండి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని మొండిచింత కాలనీలో బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఓ వృద్ధురాలి ఇల్లుకూలి నివాసానికి నీడ లేకుండా పోయింది.ఆ ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు నిమ్మల లక్ష్మి నిరుపేద కుటుంబం. కురిసిన వర్షానికి ఇల్లుకూలి బియ్యం బస్తా తడిచి,వండుకున్న అన్నం,ఇంట్లోనీ వంట సరుకులు మట్టిలో కలిసిపోయి రాత్రంతా అన్నం తినక నిద్రలేక కన్నీరు పెట్టుకుంటూ జాగారం చేసింది. ఈ సందర్భంగా ఆ వృద్ధురాలు లక్ష్మమ్మ అయ్యా వర్షానికి నా ఇల్లు కూలింది నన్ను ఆదుకోండి అంటూ, ప్రభుత్వం అధికారులు లేక ఎవరైనా దాతల సహాయం కావాలని, నన్ను ఆదుకోండి అంటూ వేడుకుంటుంది.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉక్కుల అశోక్ ప్రకటనలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధికి దోహదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ని, అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అయిన ప్పటికీ, ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి లభించలేదు. ఇతర జిల్లాల్లో ఇద్దరు, ముగ్గురు మంత్రులు ఉన్న సందర్భంలో, తెలంగాణ రాష్ట్రానికి గుండె కాయలాంటి రంగారెడ్డి జిల్లాకు ఒక మంత్రి కూడా లేకపోవడం జిల్లా ప్రజల్లో తీవ్ర నిరుత్సాహానికి దారితీస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, రంగారెడ్డి జిల్లా అభివృద్ధి స్తబ్దంగా ఉందని, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

మంత్రి పదవి ఇస్తే రంగారెడ్డి జిల్లా మరింత అభివృద్ధి మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా జిల్లా అభివృద్ధికి ఊతం లభిస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన అండగా నిలుస్తారని ఆయన అన్నారు. జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి మంత్రి పదవి అవసరమని, జిల్లా కార్యకర్తలందరూ కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.

**రంగారెడ్డి జిల్లా నుండి గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే**

"అజరుద్దీన్ కి మంత్రి పదవి ఇస్తున్నారు కదా! ఆయన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయినా ఇప్పుడు ఎమ్మెల్సీగా నియమించారు. ఇంకా ప్రమాణ స్వీకారం చేయకముందే మంత్రి పదవి ఇవ్వబడింది. మరి రంగారెడ్డి జిల్లా నుండి గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన మాల్ రెడ్డి రంగారెడ్డి కి ఎందుకు ఇవ్వడం లేదు?" అని ఉక్కుల అశోక్ ప్రశ్నించారు.

**మల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే ఆందోళన లు ఉధృతం చేస్తాం.**

మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆమరణ దీక్షకు సిద్ధమవుతానని ఉక్కుల అశోక్ హెచ్చరించారు.జిల్లా అభివృద్ధి, కార్యకర్తల ఉత్సాహం, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు దృష్ట్యా, వెంటనే రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులను కోరారు.

## మోథా తుఫాన్ ప్రభావం వల్ల వడ్లు నాని రైతుల కష్టాలు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోరసులాబాద్, అయినాపూర్, పోసాన్ పల్లి గ్రామాల్లో నిన్న కురిసిన వర్షం వల్ల వడ్లు తడిసి ముద్దలా మారాయి.రసులాబాద్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ మాట్లాడుతూ అనుకోకుండా వచ్చిన ఈ వర్షానికి తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని వారు కోరారు.అలాగే రసులాబాద్, పోసాన్ పల్లి గ్రామాలలో పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రం కొరకు ప్రభుత్వ భూమిని కేటాయించకపోవడం వల్ల ఇక్కడ ఉన్నటువంటి వెంచర్లలో ప్రైవేటు వ్యక్తుల జాగాలో పాక్స్ వడ్ల కొనుగోలు కేంద్రం పెట్టడం జరిగింది. దీనిని పెట్టేటప్పుడు ఇక్కడ ఎవరైతే ఇన్చార్జి వాళ్ళు ఉన్నారు వాళ్లు దీనిని ఒక డోజర్ సహాయంతో భూమిని చదును చెయ్యకపోవడం వల్ల కూడా ఇంకా ఎక్కువ నష్టం జరిగింది అని అన్నారు. ఇప్పటికైనా ఒక డోజర్ ఏర్పాటు చేసి ఇక్కడున్నటువంటి కుంటలు వాటిని పూడ్చే ప్రయత్నం చేయాలని మరియు ఇక్కడి ఒడ్లు పట్టే మిషిన్లు వెంటనే రిపేరు చేపించి రైతులకు అందించాలని వారు కోరారు.

గ్రామంలోని రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం మమ్మలను ఆదుకోవాలని ప్రాధేయపడ్డారు.అలాగే అయినాపూర్ బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బూర్గు స్వామి గౌడ్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మల్లయ్య, శ్రీనివాస్, దుర్గా రెడ్డి, రాజు, సంతోష్, భానుచందర్, సిద్దయ్య, మహిళలు, పాల్గొన్నారు.

## నేరాల కట్టడికి చర్యలు

### డీఎస్పీ నల్లపు లింగయ్యలి




**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య గురువారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష చేపట్టారు.స్టేషన్ పరిసరాల పరిశు భ్రత, సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... మండల పరిధిలో నేరాల నియం త్రణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు, పౌరుల పట్ల మర్యాదగా,స్నేహపూర్వకంగా వ్యవహరించాలి అని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉండకుండా త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పాత నేరస్తులు రౌడీషీటర్స్, సస్పెక్స్ పర్సన్స్ పై నిఘా ఉంచాలని, వాళ్ల వివరాలు సేకరించి నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు.విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని ప్రజలతో మమేక మవుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని ఎస్పీ దృష్టిలో ఉంచి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సాంకేతిక వ్యవస్థపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల్లో సమర్థతతో నేరాల నియంత్రణకు కృషి చేయాలి. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి అని డీఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ శివశంకర్, ఎస్సై రాజు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.